ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

23-09-2025,మంగళవారం

# తెలంగాణకు రెయిన్ అలర్ట్



.భారీ వర్షాలు కురుస్తుండగా, ముఖ్యంగా హైదరాబాద్ నగరం వర్షబీభత్సంతో అతలాకుతలం అయింది.

. వాతావరణ పరిస్థితుల కారణంగా, పంటలకు, వ్యవసాయ కార్యకలాపాలకు కూడా పెద్దగా హాని కలగే అవకాశం

.గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం

.హైదరాబాద్‌లో దంచికొడుతున్న వాన

**హైదరాబాద్,సెప్టెంబర్23:**బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడుతూ,ఈ రెండు తెలుగురాష్ట్రాల్లో-తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌లో-రానున్న రోజుల్లో విస్తృత వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలువీధులను,రోడ్లను జలమయంగా మార్చడం తోపాటు, విద్యుత్ సరఫరాపైన, ట్రాఫిక్‌పైన తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయి.వాతావరణ పరిస్థితుల కారణంగా,పంటలకు,వ్యవసాయ కార్యకలాపాలకు కూడా పెద్దగాహాని కలగే అవకాశం ఉందని వ్యవసాయ నిపుణులు అంటున్నారు.తెలంగాణలో మరో రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణకేంద్రం తెలిపింది.ముఖ్యంగా ఉత్తరతెలంగాణ జిల్లాలైన కొమురం భీంఆసిఫాబాద్,మంచిర్యాల,నిర్మల్‌వంటి ప్రాంతాల్లో ఉరుములు,మెరుపులతో కూడిన అత్యంత భారీ వర్షాలు పడతాయని హెచ్చరించింది.భారీ వర్షాలకు ఛాన్స్ నేడుసంగారెడ్డి,మెదక్,కామారెడ్డి,మహబూబ్‌నగర్,నారాయణపేట, ఆసిఫాబాద్,మంచిర్యాల,నిర్మల్, వికారాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలకు ఛాన్స్ ఉందని చెప్పారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఈ జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.ప్రజలు అవసరం లేనప్పుడు బయటకు వెళ్లకూడదని, పాత భవనాల్లో నివసిస్తున్న వారు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.అత్యవసరమైతే మాత్రమే ప్రయాణించాలని ట్రాఫిక్ శాఖ తెలిపింది.



# నాణ్యమైన విద్యకు చర్యలు: ఎ.రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,సెప్టెంబర్23:** తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ సిటీ ఏరియాను ప్రజల మౌలిక వసతులకు నిలువుటద్దం పట్టే గ్లోబల్ సిటీకి చిరునామాగా అభివృద్ధి చేయాలనిముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు.మానవజీవన ప్రమాణాలకు కొలమానమైనవిద్య,వైద్యం,రోడ్డు రవాణా, ప్రజలఆరోగ్యాన్ని కాపాడే పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని సీఎం అన్ని విభాగాల ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు.సిటీ విస్తరణలో భాగంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి,వివిధరాష్ట్రాల నుంచి ఇక్కడికి ప్రజలు గ్రేటర్ సిటీకి లక్షలాది కుటుంబాలు వలస వస్తున్నాయని అన్నారు.సిటీ పరిధితో పాటు పెరుగుతున్న జనాభాకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా అధునాతనంగా అందించే లక్ష్యంతో ప్రణాళిక రూపొందించాలని చెప్పారు.సోమవారం సచివాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ ఏరియా >>2

# హెచ్1బీ వీసా ఫీజు పెంపు .. వైద్యరంగానికి గట్టి దెబ్బ




**న్యూఢిల్లీ,సెప్టెంబర్23:** హెచ్1బీవీసా ఫీజుపెంపు అమెరికాలో అనేకరంగాల పై ప్రభావం చూపనుంది.ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ కంపెనీలకు ఇది పెద్ద సవాల్ కానుంది.భారతీయ ఐటీ కంపెనీలు అమెరికాలో పెద్దఎత్తున ఉద్యోగులను పంపిస్తున్నాయి.ఇప్పుడు ఈకొత్త ఫీజు పెంపుతో వారి ఖర్చులు మరింత పెరిగే అవకాశం ఉంది. టెక్‌రంగంలో ఉన్న ప్రతీ సంస్థ దీనిపై ఆందోళన వ్యక్తంచేస్తోంది.కేవలం టెక్ రంగమేకాదు, వైద్య రంగానికీ ఇది పెద్ద భారం అవుతుంది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ తీసుకున్న ఈనిర్ణయం పైమొదట విస్తృతవ్యతిరేకత వ్యక్తమైంది.ఆరోగ్య రంగం ప్రత్యేకంగా స్పందించింది.దేశంలోని మారుమూల ప్రాంతాలకు విదేశీవైద్యులే ప్రధాన ఆధారం కావడంతో ఫీజు పెంపు సమస్యగా మారింది.దీనిపై ఆందోళనలు వ్యక్తం కావడంతో వైద్య నిపుణులకు కొంత మినహాయింపు>>2

# రేపు తిరుమలకు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబు




**తిరుమల,సెప్టెంబర్23:** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి తొమ్మిదిరోజుల పాటు జరగనున్న సాలకట్లవార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేందుకు బుధవారం సాయంత్రం ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ వస్తున్నారు.అలాగే ఆనవాయితీ ప్రకారం సంప్రదాయంగా ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించేందుకు సిఎం చంద్రబాబునాయుడు రేపు తిరుమలకు చేరుకుంటూన్నారు.తిరుపతిలో భారీ భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నారువీరితోబాటు పలువురు మంత్రులు,ఎమ్మెల్యేలు,ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు వస్తుండటంతో తిరుమల,తిరుపతిలో భారీ భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నారు.ఇద్దరు ప్రముఖులు రేపు,ఎల్లుండి తిరుమలలోనే ఉండటనుండటంతో భద్రత పై సోమవారం ఉదయం.తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్,జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు,జిల్లా సంయుక్త కలెక్టర్ శుభంబన్సల్,తిరుపతి కమిషనర్ మోర్యతో కలసి భద్రతాఏర్పాట్లు,సౌకర్యాలుపై సమీక్షించారు.భద్రత పరంగా తీసుకోవాల్సిన చర్యలపై తిరుమల అదనపు ఎస్పీ తిరుమలలో పద్మావతి విశ్రాంతి గృహం, బేడి ఆంజనేయస్వామి ఆలయం,శ్రీవారి >>2

# విజయవాడ ఉత్సవ్ ఎగ్జిబిషన్ ప్రారంభం




**విజయవాడ,సెప్టెంబర్23:** విజయవాడలో దసరా పండుగ సందర్భంగా ఉత్సవ్ ఎగ్జిబిషన్,హెలికాప్టర్ రైడ్సు రాష్ట్ర రవాణా,యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాదొడ్డి ఘనంగా ప్రారంభించారు.అనంతరం హెలికాప్టర్లో చక్కర్లు కొట్టారు.ఈ కార్యక్రమంలో ఎంపి కేశినేని నాని,శాప్ చైర్మన్ రవినాయుడు పాల్గొన్నారు.సొసైటీ ఫర్ వైబ్రెంటర్ విజయవాడ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్ వినోదం,విజ్ఞానం,వాణిజ్యం సమ్మిళితమై ఉండి,కుటుంబాలందరికీ వినోదంతో పాటు విజ్ఞానాన్ని అందించే వేదికగా నిలవనుంది.మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దసరాపండుగ ధర్మం అధర్మంపై,సత్యం అసత్యంపై సాధించినవిజయవానికి ప్రతీక.ఈ పవిత్ర సందర్భంలో ప్రారంభమైన ఉత్సవ్ ఎగ్జిబిషన్ విజయవాడ ప్రజలప్రతిభ,వ్యాపారాన్ని సంస్కృతిని దేశానికి చూపించే వేదిక అవుతుందని పేర్కొన్నారు.ఇక విజయవాడ ఉత్సవ్ ద్వారా ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవం దేశ వ్యాప్తంగా ప్రతిధ్వనిస్తుందని గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు.దసరా శోభాయాత్రల నడుమ జరుగుతున్న ఈ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ టూరిజం అధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో జరుగుతున్న ఈ మహోత్సవం ప్రపంచంలోనే అతి పెద్ద పండుగ కార్నివల్గా నిలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.స్పీకర్ కార్యాలయంలో శాసన సభ్యులు బోండా ఉమా,గద్దె రామ్మోహన్, బోడె ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి,విజయవాడ ఉత్సవానికి ఆహ్వానం అందచేశారు.ఈ సందర్భంగాస్పీకర్ మాట్లాడుతూ సెప్టెంబరు 22 నుండి అక్టోబరు 2 వరకు పున్నమిఘాట్, తుమ్మలపల్లి కళాక్షేత్రం,ఎంజీ రోడ్,ఘంటశాల సంగీత కళాశాల, విజయవాడ ఎక్స్పోవేదికలపై జరిగే ఈ ఉత్సవం విజయవాడ సాంస్కృతికంగా గౌరవాన్ని మరింతగా పెంచుతుందని తెలిపారు.అమ్మవారి దసరా శోభాయాత్రల నడుమ జరుగుతున్న ఈ వేడుకల్లో భాగంగా ఒక్క నగరంకే ఉత్సవం అనే భావనతో నిర్వహణ జరుగుతుందని స్పీకర్ అన్నారు. ఈ ఉత్సవంలో రాష్ట్ర ప్రజలందరూ పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. దేవి కనకదుర్గ అమ్మవారి దివ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.బిగ్గెస్ట్ ఫెస్టివ్ కార్నివాల్ పేరుతో విజయవాడ ఉత్సవ్ తెచ్చిన శోభతో నగరం ప్రకాశం బ్యారేజీలా తొణికిసలాడుతోంది.ఏ కూడలి చూసినా ఉత్సవ్ ఉత్సాహమే ఉట్టిపడేలా ప్రభుత్వ యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేసింది.ది వరల్డ్స్ బిగ్గెస్ట్ ఫెస్టివ్ కార్నివాల్ పేరుతో సోమవారం నుంచి అక్టోబరు 2 వరకు సినీ,కళా,సాంస్కృతిక,క్రీడా వైభవాన్ని చాటే ప్రదర్శనలు ప్రజలను అలరించనున్నాయి.సొసైటీ ఫర్ వైబ్రంట్ విజయవాడ అధ్వర్యంలో పర్యాటకశాఖ సహకారంతో ఈ వేడులకు నిర్వహిస్తున్నారు.మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు,మంత్రి లోకేష్ ముఖ్య అతిథులుగా >>2

# అంతర్జాతీయ ప్రమాణాలతో రెండేళ్లలో వరల్డ్ క్లాస్ స్టేట్ లైబ్రరీ



**విజయవాడ,సెప్టెంబర్23:**ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో, ప్రపంచ స్థాయి స్టేట్ లైబ్రరీని రూ.150 కోట్లతో నిర్మించనున్నట్లు రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ తెలిపారు.ఈ లైబ్రరీ నిర్మాణాన్ని 24 నెలల్లో పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.రాష్ట్రంలోని గ్రంథాలయాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు,అరుదైన గ్రంథాలను (స్క్రిప్ట్ మాన్యు) కాపాడటానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. శోభా డెవలపర్స్ అనే సంస్థ గ్రంథాలయాల అభివృద్ధి కోసం రూ.100 కోట్ల విరాళం ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని మంత్రి వెల్లడించారు.విశాఖపట్నంలో రూ.20 కోట్లతో ఒక మోడల్ లైబ్రరీని నిర్మించనున్నట్లు తెలిపారు.గ్రంథాలయాల విస్తరణ,అభివృద్ధిపిల్లల్లో పఠనాసక్తిని పెంచడానికి ఆరునెలల్లో నిర్మాణాత్మక మార్పులు తీసుకువస్తామని మంత్రి లోకేశ్ అన్నారు.గ్రంథాలయాల్లో కమ్యూనిటీ కార్యక్రమాలు నిర్వహించే అంశాన్ని పరిశీలిస్తున్నామని, ఇందుకోసం కార్టూనిస్టులతో కూడా సంప్రదించినట్లు ఆయన తెలిపారు.మంగళగిరి నియోజకవర్గంలో మోడల్ లైబ్రరీ నిర్మాణం చివరి దశలో ఉందని,ఈఅక్టోబర్ నెలలోదానిని ప్రారంభిస్తామని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీలను నిర్మించనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 13 జిల్లా గ్రంథాలయాలు మాత్రమే ఉండగా,కొత్త జిల్లాల ప్రాతిపదికన మొత్తం 26 జిల్లా గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తామని లోకేశ్ వివరించారు.దీనికి సంబంధించిన ఫైల్ ఆర్థిక శాఖ పరిశీలనలో ఉందని ఆయన తెలిపారు.గ్రంథాలయాలలో పోటీ పరీక్షలకు అవసరమైన అన్నిరకాల పుస్తకాలను అందుబాటులో ఉంచుతామని మంత్రి హామీ ఇచ్చారు.



# హైదరాబాద్‌లో బంగారం ధరలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్23:** ప్రధాన నగరాల్లో బంగారం ధరలు భారీగా ఎగసి రూ.31,600 పెరుగుదల;శ్రీ గోల్డ్ కొత్త గరిష్టానికి; పండుగలకి కొనుగోలు సమయమా?భారతదేశంలోబంగారం ధరలువరుసగా రికార్డు స్థాయికి చేరుకుంటున్నాయి.నవరాత్రి పండుగ ఉత్సాహం మొదలవడంతో బంగారం,వెండి ధరలు ఎగబాకుతున్నాయి. సెప్టెంబర్ 23న శ్రీ గోల్డ్, సిల్వర్ ధరలు కొత్త ఆల్‌టైమ్ హైకి చేరుకోగా,శ్రీ గోల్డ్ తొలిసారి 3,750 మార్క్‌ను దాటింది.స్పాట్ సిల్వర్ కూడా 14ఏళ్ల గరిష్టాన్ని తాకింది.ఇదే సమయంలో,భారత్‌లో 24 క్యారెట్ బంగారం ధరలు 10 గ్రాములకు రూ.1,14,300 దాటాయి.నిపుణుల అభిప్రాయం ప్రకారం,అధిక బంగారం ధరలు కూడా కొనుగోలు ఆసక్తిని పెంచవచ్చు.సెప్టెంబర్ 23న భారతదేశంలో బంగారం ధరలు భారీగా పెరిగి కొత్త ఆల్‌టైమ్ హైను చేరాయి.100 గ్రాముల 24 క్యారెట్ బంగారంధర రూ.12,600 పెరిగి రూ.11,43,300కు చేరుకోగా, 22 క్యారెట్ బంగారం రూ.11,500 పెరిగిరూ.10,48,000కి చేరింది.అదేవిధంగా 18 క్యారెట్ బంగారం రూ.9,400 పెరిగి రూ.8,57,00కు చేరింది. 10 గ్రాముల బంగారం ధర కూడా 24 క్యారెట్‌లో రూ.1,260 పెరిగి రూ.1,14,330కు,22 క్యారెట్‌లో రూ.1,150 >>2

# "తల్లికి వందనం" సాయంపై వివరణ ఇచ్చిన నారా లోకేశ్



**అమరావతి,సెప్టెంబర్23:**రాష్ట్రంలో విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం కింద ఇప్పటివరకు 66,57,508 మంది విద్యార్థులకు ఆర్థిక సాయం అందించబడిందని రాష్ట్ర ఐటీ,విద్యాశాఖ మంత్రి నారాలోకేశ్ శాసనమండలిలో తెలిపారు. మంత్రి లోకేశ్ వివరాల ప్రకారం,పథకం ద్వారా అందుతున్న నగదు నుంచి రెండువేల రూపాయల చేయడం విద్యార్థుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు,పరిశుభ్రత,నిర్వహణ కోసం ఉపయోగించబడుతోంది.పాఠశాలలు విద్యార్థులకి మంచి వాతావరణం కల్పించడం ప్రధాన లక్ష్యం అనిఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ స్పష్టం చేసినట్లుగా, కొత్త నిబంధనలు ప్రవేశపెట్టలేదు.పాత వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన నిబంధనలు, విద్యుత్ వినియోగ పరిమితులు,భూమి పరిమితులు మరియు ఆప్కాస్ ఉద్యోగుల నియమాలను కొనసాగిస్తున్నారు.గతంలో,ప్రభుత్వాలు ఒక్కసారి మాత్రమే తగిన సాయం ఇచ్చి,ఆ తర్వాత కొంతగా తగ్గించాయి.కానీ ప్రస్తుత ప్రభుత్వం అర్హులైన ప్రతి విద్యార్థికి పూర్తి సాయం అందించాలని హామీ ఇచ్చింది.నిధుల విడుదలలో కొంతజాప్యం జరుగుతున్న అంశాన్ని మంత్రి లోకేశ్ వివరణ ఇచ్చారు.మొదటి తరగతి విద్యార్థులకు పాఠశాల ప్రారంభం తరువాత, ఇంటర్ విద్యార్థులకు అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయిన తర్వాత నిధులు విడుదల చేస్తామని >>2

# జైశంకర్ తో యుఎస్ మంత్రి భేటీ



**వాషింగ్టన్,సెప్టెంబర్23:** జైశంకర్ తో యుఎస్ మంత్రి భేటీల ఒకవైపు హెచ్1బి వీసా లక్షడాలర్లకు పెంపు, మరోవైపు సుంకాల పెంపుపై అమెరికా భారత్‌ల మధ్య గతకొన్ని రోజులుగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ప్రత్యేకంగా అమెరికాలో నివసిస్తున్న భారతీయుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఈ పరిస్థితులో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కీలక వ్యాఖ్యలు చేశారు.భారత్ తమకు చాలా ముఖ్యమని.ఆదేశంముఖ్యమైన భాగస్వామి అని అన్నారు. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 80వ సెషన్ సందర్భంగా జైశంకర్, రూబియో లోట్టే న్యూయార్క్ ప్యాలెస్ లో సమావేశం అయ్యారు.దీని తరువాత మార్కో ఎక్స్ పోస్ట్ పెట్టారు. ట్రంఫ్ టారిఫ్‌ల తరటువాత ఇరుదేశాల విదేశాంగ మంత్రులూ కలవడం ఇదే మొదటిసారి. కీలక విషయాలపై చర్చ యూఎన్జీఏలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశమయ్యానని చెప్పారు.వాణిజ్యం,రక్షణ ఔషధాలు వంటి కీలకమైన అంశాలపై చర్చలు జరిపామని తెలిపారు.ఈ సందర్భంగా భారత్ తమకు ఎంతో కీలకమని అన్నారు.క్వాడ్ తో సహ ఇండోపసిఫిక్ ప్రాంతాలను ప్రోత్సహించేందుకు కలిసి పనిచేసేందుకు రూబియో,జై శంకర్‌లు అంగీకరించారని అమెరికా ప్రకటించింది.మరోవైపు మార్కో రూబియోతో భేటీ కావడం ఆనందంగా ఉందంటూ భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ఎక్స్ పోస్ట్ చేశారు.అంతర్జాతీయ, ద్వైపాక్షిక అంశాలపై తమ మధ్య చర్చలు జరిగాయని తెలిపారు.ప్రాధాన్యరంగాల్లో పురోగతి సాధించేందుకు సంప్రదింపులు జరుపుకోవాలని నిర్ణయించుకున్నామని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు సుంకాలు,హెచ్1బి వీసాఫీజు విషయాలు కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది.రెండుదేశాల మధ్యజరిగిన భేటీతో రెండుదేశాల మధ్యమళ్లీ స్నేహసంబంధాలు మెరుగుపడే అవకాశాలున్నాయని నిపుణులు అంటున్నారు.




# మండలిలో 3 బిల్లులు ఆమోదం

**విజయవాడ,సెప్టెంబర్23:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 48వ శాసనమండలి 3వ రోజు సోమవారం ఉదయం 10గంటలకు రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు అధ్యక్షతన ప్రారంభమైంది. ప్రశ్నోత్తరాల కార్యక్రమం మొదలవగానే వైకాపా ఎమ్మెల్సీలు మొండితోక అరుణ్కుమార్, సిపాయి సుబ్రహ్మణ్యం, డాక్టర్ కుంభా రవిబాబు ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ, పీపీపీ విధానంపై ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించినట్లు మండలి చైర్మన్ తెలిపారు.ప్రశ్నోత్తరాల సమయంలో పేరాబత్తుల రాజశేఖరం నిరుద్యోగ యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ గురించి ప్రశ్నించగా పరిశ్రమలు, వాణిజ్య, ఆహార ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతూ 2029 నాటికి 20లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు సృష్టించేందుకు వివిధ విధానాలు పథక మార్గదర్శకాలను చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.తదుపరి జూన్ నుంచి వివిధ ప్రభుత్వ శాఖల్లో ఇప్పటికే మెగా డీఎస్సీ ద్వారా సుమారు 16 వేల పోస్టులకు ప్రకటన జారీ చేయగా ఇప్పటికే 15వేల మందికి పైగా ఎంపిక పూర్తయిందని, తదుపరి జూన్ నుంచి వివిధ ప్రభుత్వ శాఖల్లో రెగ్యులర్ 4,179, ఒప్పంద పరమైన ఉద్యోగులు 2046, ఆవుట్సోర్సింగ్ ప్రాతిపదికన 2,868 తో కలిపి 9,903మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు.అంతే కాకుండా వివిధ విభాగాల నుండి సేకరించిన సమాచారం ఆధారంగా జూన్ 2024 నుంచి రాష్ట్రంలో 3.48 లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామని,అదనంగా నైపుణ్యాభివృద్ధి నిర్వహించిన జాబ్మేళాల ద్వారా దాదాపు 82,012మందికి ఉద్యోగాలు కల్పించామని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ భిక్షాటన నిరోధక చట్టం 1977,సవరణ బిల్లును ఆంధ్రప్రదేశ్ బిక్షాటన నిరోధక చట్టంగా పేర్కొంటూ,రెండు సంవత్సరాల పాటు పదవిలో కొనసాగడం,ఆంధ్రప్రదేశ్ భిక్షాటన నిరోధక చట్టం 1977లోని క్లాస్(6)లో సబ్ క్లాస్(2)లో కుష్టురోగి లేదా పిచ్చివాడు అను పదములకు బదులుగా కుష్టువ్యాధి బాధిత వ్యక్తి లేదా మానసిక అనారోగ్యం గల వ్యక్తిగా మారుస్తూ సవరణలను ప్రతిపాదించగా మండలి ఆమోదం తెలిపింది.ఈ చట్టం ప్రకారం కమీషన్ చైర్మన్ లేదా సభ్యులు పదవీ బాధ్యతలు స్వీకరించిన తేది నుండి రెండు>>2

# నాణ్యమైన విద్యకు చర్యలు: ఏ.రేవంత్ రెడ్డి

>>2 అభివృద్ధిపై ప్రతిపాదనలపై చర్చించారు.ఈ సమావేశంలో కోర్ అర్బన్ సిటీ అభివృద్ధి ప్రణాళికను ఆయిదు ప్రధాన అంశాలుగా విభజించి,మొత్తం 111 ప్రతిపాదనలను స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్ పవర్ పాయింట్ ప్రజంటేషన్తో వివరించారు.నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దే ప్రతిపాదనలను మరింత లోతుగా పరిశీలించాలని,ప్రజల అవసరాలు తీర్చే మౌలిక వసతులను ప్రపంచ స్థాయి అధునాతన ప్రమాణాలతో అందించేందుకు పెద్దపీట వేయాలని సీఎం అన్నారు.పైపై మెరుగులు కాకుండా పేద, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా తెలంగాణ కోర్ అర్బన్ సిటీని అభివృద్ధి చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు.కోర్ అర్బన్ సిటీ అభివృద్ధిలో భాగంగా ప్రాథమిక విద్యను అందరికీ అందించే సంస్కరణలు ముందుగా అమలు చేయాలన్నారు.జీహెచ్ఎంసీ,కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు,ఉన్నత పాఠశాలలు,కాలేజీలన్నింటినీ గుర్తించాలన్నారు.నర్సరీ నుంచి 4వ తరగతి వరకు, 5వ తరగతి నుంచి 8వ తరగతి వరకు, 9వ తరగతి నుంచి ఇంటర్ సెకండియర్ వరకు 3 కేటగిరీలుగా నాణ్యమైన విద్యను అందరికీ అందించాలన్నారు. నర్సరీ నుంచి 4వ తరగతి స్కూళ్లపై ముందుగా ఫోకస్ చేయాలని, ప్రభుత్వ స్థలాలు, ఇటీవల కష్టాలు, ఆక్రమణల నుంచి విముక్తి పొందిన ప్రభుత్వ భూముల్లో స్కూళ్లకు అధునాతన భవనాలు నిర్మించాలన్నారు. ఇప్పుడు అరకొర వసతులతో ఉన్న నాలుగైదు స్కూళ్లను ఒకే సముదాయంలోకి తీసుకువస్తే మంచి టీచర్ల ఫలితాలుంటాయన్నారు. కొరత తీరిపోతుందన్నారు. పిల్లలకు బ్రేక్ఫాస్ట్, లంచ్, స్నాక్స్ స్కూల్లోనే అందించి, ప్రభుత్వం తరఫున పోర్ట్ అందించాలన్నారు. దీంతో పేద, మధ్యతరగతి తల్లిదండ్రులపై ఫీజుల భారం తగ్గుతుందని, ప్రభుత్వం అందించే నాణ్యమైన విద్య పిల్లల భవితకు దోహదపడుతుందన్నారు.వెంటనే ఈ ప్రణాళికను సిద్ధం చేసి అమలు చేయాలని విద్యాశాఖను సీఎం ఆదేశించారు.ఇదే విధంగా పేదలందరికీ తక్షణ వైద్య సాయం అందుబాటులో ఉండేలా ప్రత్యేక క్లినిక్కులు ఏర్పాటు చేయాలన్నారు.ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని సీఎం అధికారులను హెచ్చరించారు.ప్రపంచంలో హైదరాబాద్ కు క్లీన్ సిటీ ఇమేజీ తీసుకువచ్చేందుకు నిరంతరం శ్రమించాలన్నారు.చెత్త సేకరణలో నిరక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని మున్సిపల్,జీహెచ్ఎంసీ అధికారులను హెచ్చరించారు.చెత్త సేకరణతో పాటు క్లీన్ సిటీగా రూపొందించే ప్రణాళికలను అమలు చేసే అధికారులకు ప్రభుత్వం తరఫున ప్రోత్సహకం ఉంటుందని సీఎం ప్రకటించారు. కోర్ అర్బన్ సిటీలో ఒక్క ప్రభుత్వ ఆఫీస్ కూడా అద్దె భవనాల్లో ఉండేందుకు వీల్లేదని, ప్రతి ఆఫీస్కు సొంత భవనం ఉండాలని సీఎం అన్నారు.వాటికి అవసరమైన స్థలాలు కేటాయించాలని, ప్రాధాన్య క్రమంలో భవనాలు నిర్మించే ప్రణాళిక తయారు చేయాలన్నారు. సెక్రెటేరియట్ తో పాటు సిటీలో ఉన్న ప్రభుత్వ ఆఫీసులు, స్కూళ్లు, కాలేజీలన్నీ పునరాత్పదక విద్యుత్తున మాత్రమే వినియోగించాలని సీఎం చెప్పారు.వెంటనే ఆఫీసులపై సోలార్ విద్యుత్తు ప్లాంట్లు అమర్చాలని ఆదేశించారు. కోర్ అర్బన్ సిటీలో నాలాలు,4,5 స్కూళ్లు ఒకే సముదాయంలో ఏర్పాటు పిల్లలకు బ్రేక్ ఫాస్ట్,లంచ్,స్నాక్స్ కూడా స్కూల్లోనే ప్రభుత్వం తరఫున స్కూళ్లకు ట్రాన్స్పోర్ట్ ఏర్పాటు కోర్ అర్బన్ ఏరియా అభివృద్ధిపై సిఎం రేవంత్రెడ్డి సమీక్ష 2.0ను అన్ని హంగులతో అభివృద్ధి కుంటలు,చెర్వుల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని సీఎం ఆదేశించారు. నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భూములను కాపాడేందుకు డిజిటల్ ల్యాండ్ డేటాబేస్ విధానం అమలు చేయాలన్నారు. సిటీలో గంటల కొద్దీ ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ స్టడీ జరగాలని,ట్రాఫిక్ నియంత్రణ సమర్థంగా జరిగేందుకు అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు.సిటీలో ఉన్న అన్ని జంక్షన్లను కమాండ్ కంట్రోల్ సెంటర్కు అనుసంధానం చేయాలని చెప్పారు.సిటీలో వర్షం పడితే ట్రాఫిక్ గంటల కొద్దీ ఆగిపోతుందని, జంక్షన్లలో నీళ్లు నిల్వకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్సు నిర్మించాలని చెప్పారు. కోర్ అర్బన్ సిటీలో మున్సిపల్, పోలీస్, విద్యుత్తు, జలమండలి విభాగాల యూనిట్లు, వాటిని పర్యవేక్షించే అధికారుల పరిధి ఒకేతీరుగా ఉండాలని సీఎం సూచించారు.ఉదాహరణకు మున్సిపల్ జోన్ ఏరియా,అక్కడి పోలీస్ స్టేషన్ ఏరియా,జలమండలి, విద్యుత్తు సర్కిల్ పరిధికి ఒకే హద్దులుంటే అక్కడుండే అధికారుల పర్యవేక్షణ,సమన్వయం సమర్థవంతంగా ఉంటుందన్నారు. అందుకు వీలుగా అన్ని విభాగాలు ఏరియాను,అధికారుల హోదాలను పునర్వ్యవస్థీకరించాలని సీఎం ఆదేశించారు.సిటీలో డ్రైనేజీ,మ్యాన్ హోల్స్ క్లీనింగ్కు రోబోట్లను వాడాలని,యంత్ర పరికరాలతోనే క్లీనింగ్ జరగాలని సీఎం ఆదేశించారు.జూబ్లీహిల్స్ మహాప్రస్థానం తరహాలో మూసీ పరివాహకంలో ఉన్న అంబర్పేట్ స్మశాన వాటికను అధునాతనంగా అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు.హుస్సేన్ సాగర్ చుట్టూ నెక్లెస్ రోడ్, ఇందిరా పార్క్ సంజీవయ్య పార్కు ఏరియాను అద్భుతంగా తీర్చిదిద్దాలని సీఎం ఆదేశించారు. ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా హుస్సేన్ సాగర్ చేయాలన్నారు. ఇప్పుడున్న పార్కులన్నీ సీనియర్ సిటిజన్లకు,వాకర్లకు పనికొచ్చేవిగా మారిపోయాయని అన్నారు. అన్ని పార్కుల్లో చిల్డ్రన్ జోన్ తో పాటు పిల్లల ఆటపాటలకు వీలుగా ఆకట్టుకునే ప్లే జోన్లను అభివృద్ధి చేయాలన్నారు.వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్ ను ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు.మల్టీ స్టోరేజ్ బిల్డింగ్స్,ఫైర్ సేఫ్టీ అంశాలపై అత్యంత పకడ్బందీ. వ్యవస్థ ఉండాలని సీఎం పలు సూచనలు చేశారు.వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం, కొత్తగా పునరుద్ధరిస్తున్న చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు అంశాన్ని పటిశీలించాలన్నారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు.డ్రగ్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దేందుకు కఠిన చర్యలు అమలు చేయాలని సీఎం ఆదేశించారు.డ్రగ్స్.గంజాయి సేవించి పట్టుబడితే బాధితులుగా చూడవద్దని,కనీసం పది రోజుల పాటు రీహాబిలిటేషన్ సెంటర్లో ఉంచాలని సీఎం అన్నారు.చెర్లపల్లి జైలు ప్రాంగణంలోనే ఈ రీహాబిలిటేషన్ సెంటర్ నిర్మించాలని అన్నారు.

## విజయవాడ ఉత్సవ్ ఎగ్జిబిషన్ ప్రారంభం

>> హాజరై పున్నమి ఘాట్ వేదికపై వేడుకలు ప్రారంభించనున్నారు.గొల్లపూడిలోని ఎక్స్ పో మైదానంలో అమ్యూజిమెంట్ పార్కులు,గ్లోబల్ విలేజ్,ఎక్స్ పో,ఫుడ్ కోర్టులు,మార్కెట్స్,ఓపెన్ ఎయిర్ థియేటర్,ప్రముఖ గాయకుల లైవ్ మ్యూజిక్, సినీ వేడుకలు.పున్నమి ఘాట్ వేదికపై దాండియా నృత్యాలుతుమ్మలపల్లి కళాక్షేత్రం,మంటశాల సంగీత కళాశాలల్లో,కూచిపూడి భరతనాట్య ప్రదర్శనలు, నాటకాలు,హరికథలు,బుర్రకథలు,తోలు బొమ్మలాటలు కృష్ణా నది పక్కనే ఉన్న పున్నమి ఘాట్ వేదికపై దాండియా నృత్యాలు,లైవ్ బాండ్స్,క్లాసికల్ ఎంటర్టైన్మెంట్,వుడ్ కోర్టులు, లేజర్ షో,వాటర్ స్పోర్ట్స్,డ్రోన్ షో, బాణసంచా ప్రదర్శనలు ఉంటాయి.ఎస్ అండ్ మిసెస్ క్రౌన్ విజయవాడ,బందరు రోడ్డులో కళాకారులతో మెగటా కార్నివాల్ వాక్,విజయవాడ ఐడల్ షో, సినీ అవార్డులు,సోషల్ మీడియా అవార్డులు,స్వచ్ఛథాన్ పరుగుల వేడుక,సిద్ధార్థ వైద్య కళాశాల వద్ద హెలికాప్టర్ రైడ్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

## హెచ్1బీ వీసా ఫీజు పెంపు .. వైద్యరంగానికి గట్టి దెబ్బ

>> ఇచ్చే ఆలోచనతో ట్రంప్ ప్రభుత్వం ముందుకు వచ్చింది.డాక్టర్లకు మినహాయింపుప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం ప్రకారం డాక్టర్లు, మెడికల్ రెసిడెంట్లు వీసా ఫీజు పెంపు నుంచి మినహాయింపు పొందనున్నారు.ఆరోగ్యరంగం కోసం ఇది ఒక సాంత్వనగా భావిస్తున్నారు. హాస్పిటల్ వంటి ప్రముఖ సంస్థలు విదేశీ వైద్యులపై ఆధారపడుతున్నాయి.ఈ ఆసుపత్రుల్లో రోగుల సేవల కోసం పెద్దఎత్తున భారతీయ మరియు ఇతర దేశాల డాక్టర్లు పనిచేస్తున్నారు.వీసా ఫీజు పెంపు వల్ల ఇలాంటి సంస్థలకు వైద్య సిబ్బంది కొరత ఏర్పడే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు.ఆరోగ్య సంస్థల ఆందోళనలు వైద్య రంగంలో ఇప్పటికే డాక్టర్ల కొరత ఉంది.గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందించడానికి అంతర్జాతీయ వైద్యులే ప్రధాన బలంగా ఉన్నారు.కొత్త ఫీజు పెంపు అమలులోకి వస్తే ఈ కొరత మరింత తీవ్రమవుతుందని ఆరోగ్య సంస్థలు హెచ్చరించాయి. దీనివల్ల రోగుల సేవలు దెబ్బతినే ప్రమాదం ఉందని భావిస్తున్నారు.డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న వీసా ఫీజు పెంపు నిర్ణయంపై అన్నివర్గాల నుంచి వ్యతిరేకత వెల్లువెత్తింది. సాఫ్ట్వేర్, వైద్యరంగం మాత్రమే కాకుండా,ఇతర రంగాలు కూడా దీనికి వ్యతిరేకంగా స్పందించాయి.దీని నేపథ్యంలో ఆయన కార్యవర్గం కొంత వెనక్కి తగ్గింది.కొత్త వీసాలకు లక్ష డాలర్ల వరకు ఫీజు చెల్లించాలన్న నిర్ణయాన్ని సవరించి,వైద్య నిపుణులకు మినహాయింపు ఇవ్వడం ఒక ముఖ్యమైన మార్పు అయ్యింది.భవిష్యత్ ప్రభావం ప్రస్తుతం డాక్టర్లకు ఇచ్చిన మినహాయింపు తాత్కాలిక ఉపశమనం మాత్రమే.అయితే సాఫ్ట్వేర్ రంగం ఇంకా పెద్ద భారం మోస్తోంది.భారతీయ ఐటీ కంపెనీలకు ఇది అధిక వ్యయ భారం కలిగించే అవకాశం ఉంది.దీంతో అమెరికాలో కొత్త ప్రాజెక్టులు ప్రారంభించడంలో ఆలస్యం జరగవచ్చు.వైద్యరంగంలోనూ పూర్తిస్థాయి పరిష్కారం రాకపోతే డాక్టర్ల కొరత మరింత పెరగడం ఖాయం.

## మండలిలో 3 బిల్లులు ఆమోదం

>> సంవత్సరాల పాటు పదవిలో కొనసాగడం,ఆ సభ్యుల వయోపరిమితిని సడలిస్తూ అంటే 65సంవత్సరాల వరకు వయోపరిమితిని పెంచుతూ చేసిన సవరణ బిల్లును శాసనమండలి ఆమోదించింది.ఆంధ్రప్రదేశ్ దుకాణాలు స్థాపనల చట్టం,సవరిస్తూ ఆంధ్రప్రదేశ్ షాప్స్, ఎస్టాబ్లిష్మెంట్స్ (సవరణ) చట్టం 2025ని పరిశ్రమల శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ మండలిలో ప్రవేశపెట్టారు.ఈ చట్టం ప్రకారం ఏ దుకాణంలోని ఉద్యోగి అయినా ఏ రోజైన పది గంటలకు మించి, ఏ వారంలోనైనా 48గంటలకు మించి పని చేయకూడదని లేదా అనుమతించకూడదని తెలిపారు.ఈ బిల్లుకు వివక్ష నేతల నుండి కొంత వ్యతిరేకత రాత్రిపూట మహిళలు పూర్తి భద్రతల నడుమ పనిచేయవచ్చు వంటి సవరణలతో ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు విపక్ష నేతల నుండి కొంత వ్యతిరేకత ఎదురైనప్పటికీ మెజార్టీ సభ్యులు ఆమోదించడంతో మండలిలో బిల్లుకు ఆమోదం దక్కింది.జీఎస్టీ 2.0పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఈనెల 22వ తేది నుండి అక్టోబర్ 25వరకు నెలరోజులపాటు జిల్లా,గ్రామ స్థాయి వరకు బృహత్తరమై ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తునట్లు ఆయన తెలిపారు. రెవెన్యూ,వాణిజ్య పన్నులు, పంచాయతీరాజ్ శాఖాధికారులు ఈ బృహత్తరమైన ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.

## హైదరాబాద్లో బంగారం ధరలు

>> పెరిగి రూ.1,04,800కు, 18 క్యారెట్లో రూ.940 పెరిగి రూ.85,750కు చేరింది.గత ఐదు రోజులుగా బంగారం ధరలు వరుస రికార్డులు నమోదు చేస్తున్నాయి.ఉదాహరణకు, సెప్టెంబర్ 23న 100 గ్రాముల బంగారం రూ.12,600 పెరగగా, సెప్టెంబర్ 22న రూ.9,200, సెప్టెంబర్ 20న రూ.8,200, సెప్టెంబర్ 19న రూ.1,600 పెరిగింది. అయితే, సెప్టెంబర్ 21న ధరల్లో మార్పు లేదు. మొత్తంగా, సెప్టెంబర్ 19 నుండి సెప్టెంబర్ 23 వరకు 100 గ్రాముల 24 క్యారెట్ బంగారం ధర రూ.31,600 పెరిగింది. అదే సమయంలో, 10 గ్రాముల బంగారం రూ.3,160 పెరిగింది.

## రేపు తిరుమలకు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబు

>> ఆలయం,తిరిగి వాహనమండపం,అతిదిగృహం చేరుకోనుండటంతో పరిసరాల్లో భద్రత పరంగా తీసుకోవాల్సిన చర్యలపై తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణకు,డిఎస్పీ విజయ శేఖర్కు సూచనలు చేశారు.ప్రోటోకాల్ అంశాలు తదితర విధులుతోబాటు తిరుమలలో ముఖ్యమంత్రి పర్యటన ఆద్యంతం పోలీసు భద్రత నడుమ సాగనుంది.

## "తల్లికి వందనం" సాయంపై వివరణ ఇచ్చిన నారా లోకేశ్

>> తెలిపారు.అలాగే,ఎస్సీ విద్యార్థులకు కేంద్రం వాటా కలిపే ప్రక్రియ కొంత సమయం తీసుకుంటుందని ఆయన వెల్లడించారు.పథకం అమలులో ఏవైనా సమస్యలు, పొరపాట్లు దొర్లితే వాటిని సరిదిద్దడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని,సమస్యలున్నా వాట్సాప్ ద్వారా సమాచారం అందించవచ్చని మంత్రి సూచించారు.తద్వారా పారిశుద్ధ్య కార్మికులు, అర్హత కలిగిన ఆశా,అంగన్వాడీ వర్కర్లకు కూడా పథకం వర్తింపచేయడానికి కేబినెట్లో చర్చలు జరుగుతున్నాయి అని ఆయనతెలిపారు.

## నేడు మేడారానికి సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,సెప్టెంబర్23:**సమ్మక్కసారలమ్మ జాతర అభివృద్ధి పనులను ప్రారంభించడానికి,అలాగే గద్దెల ప్రాంగణం విస్తరణ మరియు డిజైన్లపై సమీక్ష చేయడానికి సీఎం రేవంత్రెడ్డి మంగళవారం మేడారం రానున్నారు.ప్రతి రెండేళ్లకోసారి జాతర ప్రారంభానికి ముందు చేపట్టే అభివృద్ధి పనుల శంకుస్థాపన కోసం సీఎం రావడం ఇది తొలిసారి కావడం విశేషం. 2026 జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు జరగనుందని ప్రకటించిన జాతరలో భక్తులకు పలు సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ఇప్పటికే రూ.150 కోట్లు విడుదల చేసింది. ఈ నిధులతో శాశ్వత అభివృద్ధి పనులు, అలాగే ప్రకృతి దైవాలైన సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు,గోవిందరాజుల గద్దెలను ఆధునికీకరించేందుకు ప్రణాళికలు రూపొందించారు.ప్రస్తుతం సమ్మక్క,సారలమ్మ గద్దెలు ఒక వరుసలో ఉంటున్నాయి.భక్తులు క్యూ లైన్లో సమ్మక్క,సారలమ్మ దర్శించుకుని,తరువాత పగిడిద్దరాజు,గోవిందరాజుల గద్దెల వద్దకు రావడం ఇబ్బందికరంగా మారింది.ఈ సమస్యను పరిష్కరించేందుకు నలుగురు గద్దెలను ఒకే వరుసలో నిర్మించాలనుకుంటున్నారు.గద్దెల చుట్టూ ఉన్న ఇనుపగ్రిల్స్ ను తొలగించి,వాటిని గ్రానైట్తో నిర్మించాలను కుంటున్నారు.గిరి జన పూజారుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, నాలుగైదు రకాలుగా గద్దెల డిజైన్లు రూపొందించారు.సీఎం రేవంత్ సమీక్షలో ఒక డిజైన్ను ఖరారు చేసి,శంకుస్థాపన చేయనున్నారు. ప్రస్తుతం 32 గుంటల్లో తల్లుల గద్దెల ప్రాంగణం ఉండగా,నాలుగు వైపులా మరో 20 అడుగుల మేర విస్తరించాలని భావిస్తున్నారు.గద్దెల విస్తరణ,అతిథిగృహాల నిర్మాణానికి మొత్తం 23 ఎకరాల భూమిని సేకరించనున్నారు.జంపన్న వాగుపై నీరు ఎప్పటికీ నిలిచేలా రెండు, మూడు చోట్ల చెక్ డ్యామ్లు నిర్మించాలన్న ప్రతిపాదనలు ఉన్నప్పటికీ,గత అనుభవాల కారణంగా కొందరు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.భక్తుల విశ్వాసాలకు భంగం కలగకుండా జంపన్న వాగులో నిరంతం నీరు ప్రవహించేలా ప్రణాళికరూపొందించాలన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.సీఎం పర్యటనలో భాగంగా ఐలాపూర్ వరకు రోడ్డు నిర్మాణం, జాతర ప్రాంతంలో సీసీ రోడ్లు,డ్రెయినేజీలు,ఇతర అభివృద్ధి పనుల భూమిపూజచేయనున్నారు.మేడారం ఆలయ విస్తరణపై సూచనలుమేడారం ఆలయ విస్తరణపై అధికారులు,మాస్టర్ ప్లాన్ గురించి సీఎం రేవంత్రెడ్డి పలు సూచనలు చేశారు.ఆలయ ఆవరణలోని చెట్లను సంరక్షించుకుంటూనే విస్తరణను కొనసాగించాలని సూచించారు.జాతరలో 2026 మహా జాతర ప్రారంభానికి ముందు అన్ని పనులు పూర్తవ్వాలని అధికారులకు ఆదేశించారు.అలాగే,సమ్మక్కసారలమ్మ గద్దెల ప్రాంగణం విస్తరణ,పునర్నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా అమ్మవార్లకు సీఎం రేవంత్రెడ్డి 68కేజీల బంగారంసమర్పించి,ప్రత్యేక లు నిర్వహించారు.

## జొన్న లడ్డు




కావలసిన పదార్థాలు: జొన్నపిండి – ఒకకప్పు, బెల్లం–అరకప్పు,పల్లీలు–అరకప్పు,నెయ్యి–పావుకప్పు,యాలకుల పొడి –అర టీస్పూన్

**తయారు చేసే విధానం:** స్టౌ మీద ప్యాన్ పెట్టి పల్లీలను దోరగా వేయించి పక్కనపెట్టుకోవాలి. అదే ప్యాన్ లోపావుకప్పునెయ్యివేసి,వేడయ్యాక జొన్నపిండి జోడించి పచ్చివాసన పోయేవరకు సన్నని మంటమీద వేయించాలి.ఇప్పుడు ఒక మిక్సీ జార్తీసుకునివేయించినపల్లీలు,జొన్నపిండి ,బెల్లం వేసి మెత్తగా మిక్సీ పట్టి ఒక ప్లేట్లో తీసుకోవాలి.పిండి మిశ్రమంలో మిగతా నెయ్యి,యాలకుల పొడి వేసి బాగా కలిపి లడ్డూ ఆకారంలో చేసుకుంటే జొన్న లడ్డురెడీ.



## హైదరాబాద్ ఒకే ఏడాదిలో రూ.50,000 కోట్ల భూమిని తిరిగి పొందింది




**హైదరాబాద్,సెప్టెంబర్23:**హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీగత ఒక సంవత్సరంలో రూ.50,000 కోట్లు విలువైన 923 ఎకరాల ప్రభుత్వ భూమిని తిరిగి పొందింది.కమిషనర్ ఏ.వి. రంగనాథ్ సోమవారం తెలిపారు,ఏజెన్సీ 923.14 ఎకరాల ప్రభుత్వభూమి, సరస్సులు,పార్కులు,నాళాలు మరియు రోడ్లను తిరిగి పొందిందని.అతను మాట్లాడుతూ,జులై19,2024న ఏర్పడినప్పటి నుంచి 96 డ్రైవ్లు నిర్వహించి సుమారు 581 ఆక్రమణలను తొలగించిందని చెప్పారు.తిరిగి పొందిన భూమిలో 424 ఎకరాల ప్రభుత్వ భూమి, 233 ఎకరాల సరస్సులు, 218 ఎకరాల రోడ్లు ఉన్నాయి.అలాగే 15 ఎకరాల నాళాలు మరియు 25 ఎకరాల పార్కులపై ఆక్రమణను తొలగించారు.కమిషనర్ చెప్పారు,ఇప్పటి వరకు సరస్సులు, పార్కులు, రోడ్లు, నాళాలు, ప్రభుత్వ భూములు మరియు అక్రమ లేఅవుట్లపై సుమారు 5,000 ఫిర్యాదులు అందుకున్నది. వీటిలో సుమారు 75 శాతం ఫిర్యాదులను మరియు వాటర్లాగింగ్ సమస్యలను పరిష్కరించడంలో పరిష్కరించామని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ఏజెన్సీగా ఏర్పాటు చేసింది, దీని ముఖ్య ఉద్దేశ్యం అపారత మరియు ప్రమాద నివారణ, అలాగే పార్కులు, నాళాలు, ఓపెన్ స్పేస్లు,ప్రభుత్వ భూములను రక్షించడం.తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్లో 2,055 చ.కి.మీ విస్తీర్ణంలో 150 వార్డులు,ఏడు ఇతర కార్పొరేషన్లు, 20 మునిసిపాలిటీలను కవర్ చేస్తుంది.రంగనాథ్ చెప్పారు,ఇప్పటివరకు ఆరు సరస్సుల పునరుద్ధరణ,జీవనీకరణకు రూ.58.40 కోట్లు వ్యయం చేసింది.వీటిలో అంబర్పేట్లోని బతుకమ్మ సరస్సు కూడా ఉంది,ఇది సీఎం ఏ.రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 26న ప్రారంభించనున్నారు.అతను వెల్లడించారు,ఆరు సరస్సులను పునరుద్ధరించ డంతో వాటివిస్తీర్ణం 105 ఎకరాల నుండి 180 ఎకరాలకు పెరిగింది,దాంతో సుమారు 75 ఎకరాల ఆక్రమణ భూమిని తిరిగి పొందారు.కమిషనర్ చెప్పారు,పరిధిలోని180 సరస్సులలో 1000 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి పని జరుగుతోంది,దీని అంచనా వ్యయంరూ.8.60 కోట్లు.మరో 14 సరస్సుల పునరుద్ధరణ కోసం గుర్తించి, ప్రభుత్వం కు ప్రపోజల్లు పంపింది.ఏజెన్సీ డ్రోన్ ఆధారిత ఫైనలైజేషన్ ద్వారా సరస్సులను పరిశీలించేందుకు,వార్షిక మార్పులను గుర్తించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. ట్యాంకులు,నాళాలు,ప్రభుత్వ ఆస్తుల జియోఫెన్సింగ్ కూడా చేపడతారు.ప్రతిపాదనలు రియల్ టైమ్ డ్యాష్బోర్డ్ మరియు విభాగాల మధ్య సమన్వయానికి అలర్ట్సను కూడా కలిగి ఉంటాయి.51 డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ టీమ్స్తో 825 సిబ్బందిను ఎదుర్కోవడానికి ఉన్నాయి.ఈ ఏడాదిలో 72 టీమ్స్కు పెంచనున్నారు అని కమిషనర్ జోడించారు.

## నవరాత్రి సమయంలో కలలు - శుభప్రదమైన సంకేతాలు



నిద్రలో కలలు కనడం ప్రతిఒక్కరికీ సహజం.అయితే స్వప్న శాస్త్రం ప్రకారం కొన్ని కలలు భవిష్యత్తులో జరగబోయే శుభం లేదా అశుభం గురించి సంకేతాలు ఇస్తాయి.ప్రత్యేకంగా నవరాత్రి పవిత్రమైన సమయంలో వచ్చే కొన్నికలలు చాలా శుభప్రదంగా పరిగణించబడతాయి.ఈ కలలు దుర్గాదేవి కరుణతో వ్యక్తుల జీవితంలో సువర్ణకాలం ప్రారంభమవుతుందని సూచిస్తాయి.హిందూ సంప్రదాయంలో శారదీయ నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతాయి.ఈ తొమ్మిది రోజులలో దుర్గాదేవి తొమ్మిది రూపాలను పూజిస్తారు. ఉపవాసం,భక్తి,ఆరాధనతో ఈ ఉత్సవాలు కొనసాగుతాయి.ఈ సమయంలో కనిపించే కొన్ని ప్రత్యేక కలలు అదృష్టానికి సూచనగా భావించబడతాయి.సింహాన్ని కలలో చూడటంనవరాత్రి సమయంలో సింహం కనిపించడం దుర్గాదేవి ఆశీర్వాదానికి సంకేతం. ఇది శత్రువులపై విజయం,ఆర్థిక లాభం,వృత్తిపరమైన పురోగతిని సూచిస్తుంది.దుర్గాదేవిని కలలో చూడటం కలలో దుర్గాదేవి దర్శనం చాలా శుభప్రదం.అమ్మవారు నవ్వుతూ కనిపిస్తే ఆనందం,విజయాలు,శ్రేయస్సు లభిస్తాయని భావిస్తారు.అమ్మాయి కనిపించడం నవరాత్రి రోజుల్లో కలలో అమ్మాయి కనిపిస్తే అది దుర్గాదేవి కరుణకు సూచన.ముఖ్యంగా అమ్మాయినవ్వుతూ,శుభ్రమైనవస్త్రాలు ఉంటే అదిసంపద,సౌభాగ్యం రానున్న సంకేతం.దీపం కనిపించడంకలలో వెలిగే దీపం కనిపిస్తే ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని అర్థం. ఇది శుభప్రదమైన సూచన.లక్ష్మీదేవిని కలలో చూడటం లక్ష్మీదేవి దర్శనం కలలో కనిపిస్తే ఆర్థిక సమస్యలు తొలగిపోవడంతో పాటు త్వరలో లాభాలు పొందుతారని భావిస్తారు.పూజ చేస్తున్నట్లు కలగడం కలలో పూజ చేస్తూ కనిపించడం వృత్తి,వ్యాపారంలో పురోగతి మరియు పెండింగ్ పనులు పూర్తవుతాయని సూచిస్తుంది.పార్వతీదేవిని కలలోచూడటం పార్వతీదేవిదర్శనంకలలోరావడంఉద్యోగం, వ్యాపార రంగంలో శ్రేయస్సుకు సూచన.దేవాలయం దర్శనం కలలో దుర్గాదేవి ఆలయం కనిపిస్తే కుబేరుని ఆశీర్వాదం లభిస్తుందని,ఆర్థిక సమస్యలు తొలగిపోతాయని స్వప్న శాస్త్రం చెబుతోంది.

## వాట్సప్ గవర్నెన్స్ తో 751 పౌరసేవలు

**విశాఖ,సెప్టెంబర్23:**పాలనలో డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ అత్యంత ముఖ్యమైనఅంశమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. సాంకేతికతతోనే ప్రజలకు పాలను మరింత చేరువ చేసే అవకాశం ఉంటుందని సీఎం స్పష్టం చేశారు.కేంద్ర ఐటీ సమాచార మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ ఈ గవర్నెన్స్ సభకు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సివిల్ సర్వీసెస్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ థీమ్ తో జరుగుతున్న 28వ జాతీయ ఈగవర్నెన్స్ సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు.ప్రభుత్వ శాఖల ద్వారా అందే పౌర సేవలను మరింత సమర్థంగా నిర్వహించేందుకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్,సైబర్ సెక్యూరిటీ లాంటి సాంకేతికత కీలకమని సీఎం స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఐటీ,ఈ గవర్నెన్స్ అంశాలతో పాలనలోమార్పులు వచ్చాయని ముఖ్యమంత్రిఅన్నారు.కమ్యూనికేషన్ సంస్కరణల ద్వారా ప్రజా జీవనంలోనూ విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని స్పష్టం చేశారు.ఈ వ్యవస్థలను అమలు చేసే సమయంలో సాంకేతికతను అందిపుచ్చుకుని గతంలోనే ఉమ్మడి ఏపీలో ఈ సేవ, మీసేవ ద్వారా ప్రభుత్వ శాఖలు అందించే పౌర సేవలను ప్రజల దగ్గరకు తీసుకెళ్లామని సీఎం అన్నారు.ఈఫైల్స్,ఈకేబినెట్ లాంటి అంశాలతో వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఏర్పడిందని అన్నారు.అలాగే ఈ వ్యవస్థలను అమలు చేసే సమయంలో సైబర్ సెక్యూరిటీ కూడా అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ఐటీతో వచ్చినవిస్తృత ప్రయోజనాలను అందిపుచ్చు కోగలుగుతున్నామని అన్నారు.ఈ ప్రక్రియను మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు మనమిత్ర వాట్సప్ గవర్నెన్సును అమలుచేస్తున్నామని సీఎం వివరించారు.మొత్తం 751 పౌరసేవల్ని వాట్సప్ ద్వారా పౌరులకుఅందిస్తూ పాలనను తీసుకెళ్లామని స్పష్టం చేశారు.




## కాలువలో కోబ్రా పామును చూసి భయాందోళనకు గురైన స్థానికులు




అనకాపల్లి జిల్లాలోని దేవరాపల్లి మండలంలో ఒక భారీ కింగ్ కోబ్రా స్థానికంగా కలకలం రేపింది. జనావాసాలకు సమీపంలోని కాలువలో ఈ విషసర్పాన్ని చూసి ప్రజలు భయంతో పరుగులు తీశారు. చివరకు ఒక వన్యప్రాణి సంరక్షకుడు రెండు గంటల పాటు శ్రమించి దాన్ని సురక్షితంగా బంధించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.జనావాసాల్లో భారీ రాచనాగు దేవరపల్లి మండలంలోని రైవాడ కాలువలో ఒక భారీ రాచనాగు (కింగ్ కోబ్రా) సంచరిస్తుండటాన్ని స్థానిక ప్రజలు గమనించారు. దాని పరిమాణం చూసి తీవ్ర భయాందోళనకు గురైన వారు వెంటనే ఈస్టర్న్ ఘాట్స్ వైల్డ్లైఫ్ సొసైటీ సభ్యుడైన కృష్ణకు సమాచారం అందించారు. ఆయన వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పామును పట్టుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు.రెండు గంటల శ్రమ తర్వాత బంధించిన వైనం దాదాపు రెండు గంటల పాటు తీవ్రంగా శ్రమించిన కృష్ణ, ఎట్టకేలకు గిరినాగును చాకచక్యంగా బంధించారు. అనంతరం అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా, వారి పర్యవేక్షణలో ఆ గిరినాగును సమీపంలోని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో సురక్షితంగా విడిచిపెట్టారు.దీంతో స్థానిక గ్రామస్థులు అధికారులకు, కృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

## నవరాత్రుల్లో ఉపవాసం - ఆరోగ్య పరిణామాలు మరియు జాగ్రత్తలు



**విజయవాడ,సెప్టెంబర్23:** దేవీ నవరాత్రులు భక్తి,శాంతి మరియు ఆధ్యాత్మికతతో జరుపుకునే ప్రత్యేకపండుగ.తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని పూజిస్తూ,అనేక మంది భక్తులు ఉపవాసం కూడా ఆచరిస్తారు.కొందరు ఒక్క పూట భోజనం చేస్తే,మరికొందరు మూడు పూటలూ ఆహారం తీసుకోకుండా ఉండటం జరుగుతుంది. అయితే, దీర్ఘకాలపాటు ఆహారం తీసుకోకపోవడం వల్ల అనారోగ్యసమస్యలు వస్తాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.తలనొప్పి మరియు అలసట – ఉపవాసం సమయంలో శరీరానికి అవసరమైన గ్లూకోజ్ అందకపోవడం వల్ల మెదడులో శక్తి తగ్గుతుంది.దీని ఫలితంగా తలనొప్పి, అలసట, దృష్టి గందరగోళం వంటి సమస్యలు రావచ్చు నీటి లోపం-కొందరు ఉపవాసంలో సరైనగా నీళ్ల,పండ్లరసాలు తీసుకోకపోవడం వల్ల శరీరంలో నీటిశాతం తగ్గుతుంది.దీనివల్లడీహైడ్రేషన్,నలు మందు సమస్యలు,నాలుక ఎండిపోవడం,తలనొప్పి వంటి సమస్యలు వస్తాయి.గ్యాస్, అసిడిటీ సమస్యలు-పొట్టలో ఎటువంటిఆహారం లేకపోవడం వల్ల కడుపుఉబ్బరం,మంట,ఛాతీలో నొప్పి,అసిడిటీ సమస్యలు పెరుగుతాయి.మధ్యలో పండ్ల రసాలు,పాలు లేదా మజ్జిగ తాగడం వల్ల వీటినితగ్గించవచ్చు.పోషకలోపం–ఉపవాసం వల్ల శరీరానికి కావాల్సిన విటమిన్లు,ప్రోటీన్లు, మినరల్స్ అందక పోవడం జరుగుతుంది.పాలు, పండ్లు,డ్రై ఫ్రూట్స్,పన్నీర్ వంటి పోషక విలువలున్న ఆహారాలను తీసుకోవడం అత్యంత అవసరం.రక్తపోటులో మార్పులు–అధిక లేదా తక్కువ రక్తపోటు ఉన్నవారికి ఉపవాసం ప్రమాదకరంగా మారవచ్చు. రక్తపోటులో హెచ్చుతగ్గులు రావడంవల్ల కళ్లు తిరగడం,మనోసెర్యం తగ్గడం వంటి సమస్యలు ఏర్పడతాయి. కండరాల నొప్పులు–శరీరానికి సరిపడని ప్రోటీన్ అందకపోవడం వల్లకండరాలు బలహీన పడతాయి.ఉపవాస సమయంలో కూడాపాలు,పన్నీర్, గింజలువంటి ప్రోటీన్ ఆహారాలనుతీసుకోమేలు.



## రెండు గంటలకు మించి ఫోన్ వాడకూడదు ..ఎక్కడంటే?

**న్యూఢిల్లీ,సెప్టెంబర్23:**స్మార్ట్‌ఫోన్ వ్యసనం ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోతున్న తరుణంలో జపాన్‌లోని ఐచి రాష్ట్రం,టోయోవాకే నగరం ఒక వినూత్న నిర్ణయం తీసుకుంది.ప్రజలు వినోదం కోసం స్మార్ట్‌ఫోన్‌లు,పర్సనల్ కంప్యూటర్లు,టాబ్లెట్‌ల వాడకాన్ని రోజుకు కేవలం రెండు గంటలకు పరిమితం చేయాలని కోరుతూ మంగళవారం ఒక ఆర్డినెన్స్‌ను ఆమోదించింది. జపాన్‌లో ఇలాంటి నిబంధన తీసుకువచ్చిన తొలి నగరంగా టోయోవాకే నిలిచింది. ఈ కొత్త నిబంధన అక్టోబర్ 1 నుంచి అమల్లోకిరానుంది. ఉద్దేశం, మినహాయింపులు ఈఆర్డినెన్స్ కేవలం ఒకమార్గదర్శకం మాత్రమేనని,దీనిని ఉల్లంఘించిన వారిపై ఎలాంటి జరిమానాలు విధించబోమని నగర పాలక సంస్థ స్పష్టం చేసింది. చదువు, ఆఫీస్ పనులు,ఇంటి పనులకోసం ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించడానికి ఈ నిబంధన నుంచి మినహాయింపు ఇచ్చారు. ఈ నిర్ణయం వెనుక ఉన్న ఉద్దేశాన్ని నగర మేయర్ మసఫుమి కౌకి వివరిస్తూ,ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే మా ప్రధాన లక్ష్యం. స్మార్ట్‌ఫోన్‌ల వాడకం వల్ల నిద్రలేమి వంటి సమస్యలు వస్తున్నాయో లేదో ప్రజలు గమనించుకోవాలి" అని తెలిపారు.కుటుంబ సంబంధాల పెంపు, ప్రజల స్పందన కుటుంబ సభ్యుల మధ్య సంభాషణలు పెంచడం కూడా ఈ ఆర్డినెన్స్ లక్ష్యమని మేయర్ పేర్కొన్నారు. ఈ ఆర్డినెన్స్‌లో భాగంగా, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు రాత్రి 9 గంటల తర్వాత, 18 ఏళ్లలోపు వారు రాత్రి 10 గంటల తర్వాత స్మార్ట్‌ఫోన్‌లు,ఇతర గాడ్జెట్‌లు వాడకుండా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు.ఈ నిర్ణయంపై స్థానిక ప్రజల నుంచి మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. కొందరు ఇది వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకోవడమేనని విమర్శిస్తుండగా, మరికొందరు కుటుంబంతో చర్చించడానికి ఇదొక మంచి అవకాశమని భావిస్తున్నారు.నిబంధనలు,భవిష్యత్‌కార్యాచరణ ప్రజల అభిప్రాయాలను, నిబంధన ప్రభావాన్ని ఎప్పటికప్పుడు సమీక్షించి,అవసరమైతే మార్పులు చేస్తామని నగర కౌన్సిల్ హామీ ఇచ్చింది.

## సినిమా టికెట్ ధరలపై హైకోర్టు తాత్కాలిక స్టే


**బెంగళూరు,సెప్టెంబర్23:**కర్ణాటక ప్రభుత్వం ఇటీవలే సినిమా టికెట్ ధరలను గరిష్టంగా రూ.200కి పరిమితం చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. సింగిల్ స్క్రీన్స్ నుంచి మల్టీప్లెక్స్‌ల వరకు అన్ని థియేటర్లలో ఈ పరిమితి అమలులోకి రావాల్సి ఉంది. ప్రజలకు తక్కువ ధరలో సినిమాలు అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.మల్టీప్లెక్స్ యజమానుల అభ్యంతరం ఈనిర్ణయం పైమల్టీప్లెక్స్ యజమానులు మరియు సినీనిర్మాతలు వ్యతిరేకత వ్యక్తం చేశారు.సింగిల్ స్క్రీన్లతోపోలిస్తే మల్టీప్లెక్స్ నిర్వహణ ఖర్చులుఎక్కువగా ఉంటాయని, అందువల్ల ఒకే ధర విధించడం అన్యాయమని వారు వాదించారు.

## రణబీర్ కపూర్‌పై జాతీయ మానవ హక్కుల కమిషన్ సీరియస్..కారణమిదే?



**బాలీవుడ్,సెప్టెంబర్23:** బాలీవుడ్‌లోకి మరో వివాదానికి తెరతీయ బడింది–హీరోరణబీర్ కపూర్ ఓవెబ్ సిరీస్‌లో కనిపించగా అతడు ఇసిగరెట్ తాగుతూ కనిపించటంతో కొత్త సమస్య ఏర్పడింది.ఈ సిరీస్ పేరు,దర్శకత్వం అర్యాన్ ఖాన్. వహించారు.రణబీర్ కపూర్ పై ఇప్పుడు ఏకంగా జాతీయ మానవ హక్కుల కమిషన్ చర్యలు తీసుకోడానికి సిద్ధమైంది.చట్టాన్ని ఉల్లంఘించారనే ఆరోపణలతో వెంటనే అతడిపై కేసునమోదు చేయాలని ముంబై పోలీసులను ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఆదేశించింది.షారుక్‌ఖాన్ తనయుడు ఆర్యన్ ఖాన్ తెరకెక్కించిన ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్ సిరీస్ ఇటీవలే నెట్ ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కు వచ్చినసంగతి తెలిసిందే.హిందీ చిత్రపరిశ్రమలోని పరిస్థితులకు అద్దంపట్టే ఈ వెబ్ సిరీస్ లో పలువురు పాపులర్ స్టార్స్, దర్శక నిర్మాతలు అతిథి పాత్రలు పోషించారు.రణబీర్ కపూర్ నటించడంపై ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఆగ్రహంవ్యక్తం వారిలో రణబీర్‌కపూర్ కూడాఉన్నారు.అయితే అందులో ఆయన ఎలక్ట్రానిక్ సిగరెట్ తాగుతూ కనిపించడమే ఇప్పుడుతంటాలు తెచ్చిపెట్టింది.ఇ సిగరెట్ నిషేధ చట్టాన్ని అతిక్రమించడంపై మానవ హక్కుల కమిషన్‌సీరియస్ అయింది.ఎలక్ట్రానిక్ సిగరెట్లచట్టాన్నిఉల్లంఘించి, ఇ సిగరెట్‌ను వినియోగిస్తూ రణబీర్ కపూర్ నటించడంపై ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఆగ్రహం వ్యక్తం చేసింది.అతనితో పాటుగా ఆ సిరీస్ నిర్మాతలు,స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ పైనా కేసునమోదు చేయాలనిఆదేశించింది.యువతను తప్పుదోవ పట్టించే ఇలాంటి కంటెంట్‌పై తగిన చర్యలు తీసుకోవాంటూ కేంద్ర సమాచార,ప్రసార మంత్రిత్వశాఖ కార్యదర్శికి నోటీసులు జారీ చేసింది.భారతదేశంలో సిగరెట్‌లను బ్యాన్‌చేసిన సంగతితెలిసిందే.ఇండియాలో బ్యాన్ చేయబడిన ఎలక్ట్రానిక్ సిగరెట్ 2019 నుంచే ఎలక్ట్రానిక్ సిగరెట్ల నిషేధ చట్టం అమల్లోఉంది.దీనికింద ఇసిగరెట్లఉత్పత్తి,తయారీ,దిగుమతులు ఎగుమతులు, రవాణా,విక్రయం,పంపిణీ,నిల్వ,వినియోగం,ప్రకటనల పై నిషేధం విధిస్తారు.ఇండియాలో బ్యాన్ చేయబడిన ఎలక్ట్రానిక్ సిగరెట్ తో రణబీర్ కపూర్ కలిసి నటించడం వివాదాస్పదంగా మారింది.దీనిపై రణబీర్,బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్ టీమ్ ఏ విధంగా స్పందిస్తారో చూడాలి.

## సీఎం చంద్రబాబు, టీజి సీఎం రేవంత్ రెడ్డికి పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు



**విజయవాడ,సెప్టెంబర్23:**ఓజీ చిత్రానికి సహకారం అందించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి లకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలియచేశారు.సినిమా పరిశ్రమలు రెండు తెలుగురాష్ట్రాల్లో అందుతున్న ప్రోత్సాహకాలకు ఇరువురు ముఖ్యమంత్రులూ చూపిస్తున్న చొరవే కారణమని కొనియాడారు. ఇవాళ హైదరాబాద్లో నిర్వహించిన ఓజీ కన్సర్ట్ కి అనుమతులు ఇవ్వడంలో తెలంగాణ ప్రభుత్వం సహకరించింది.అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ మంత్రివర్గ సభ్యులకు, డీజీపీ జితేందర్ కి,హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనర్ సివిఆనంద్‌కి లాల్‌బహదూర్ ఈస్టేడియం నిర్వాహకులు,అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.భారీ వర్షం కురుస్తున్నా ఈ వేడుకలో ఎనలేని ఉత్సాహంతో అసంఖ్యాకంగా అభిమానులు పాల్గొన్నారు.వారు చూపిస్తున్న అభిమానం,ఉత్సహం మరువలేనిది వారికి మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.ఈ కార్యక్రమ నిర్వహణలో భాగం పంచుకున్న శ్రేయాస్ మీడియా సంస్థకు,బందోబస్తు చేపట్టిన పోలీసు సిబ్బందికి ధన్యవాదాలు.చిత్రానికి సహకరించిన కూటమి ప్రభుత్వ మంత్రివర్గ సహచరులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిత్రానికి సహకరించిన కూటమి ప్రభుత్వ మంత్రివర్గ సహచరులకు,పోలీసు,రెవిన్యూశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.ఈ సినిమాకు ప్రచారం కల్పిస్తున్నప్రింట్,ఎలక్ట్రానిక్,వెబ్ మీడియా యాజమాన్యాలు,ఫొటో గ్రావర్లు, వీడియోగ్రావర్లు,విలేకర్లకు కృతజ్ఞతలు.ఓజీ చిత్ర రూపకల్పనలో ఎంతో తపించిపని చేసిన దర్శకుడు సుజిత్, నిర్మాతలు డివివి దానయ్య, మ్యూజిక్ దర్శకుడు తమన్,నటీనటులు,రచయితలు,సాంకేతిక నిపుణులకు మనస్పూర్తిగా అభినందనలు తెలియచేస్తున్నాను అని పవన్‌కళ్యాణ్ ప్రకటన చేశారు.

## వాళ్లకున్న ధైర్యం మాకులేదని వాపోతున్న అక్తర్



**న్యూఢిల్లీ,సెప్టెంబర్23:**ఇటీవలి కాలంలో పాకిస్థాన్ క్రికెట్ జట్టు వరుస పరాజయాలతో ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ముఖ్యంగా ఆసియా కప్ 2025లో టీమిండియా చేతిలో రెండుసార్లు ఓటమి పాలవడం పాక్ అభిమానుల్లో నిరాశను కలిగించింది.ఈ పరిస్థితుల్లో ఆ దేశ మాజీ వేగవంతమైన బౌలర్,రావల్పిండి ఎక్స్‌ప్రెస్ అని పిలువబడే షోయబ్ అక్తర్ తన ఆవేదన వ్యక్తం చేశారు.ఒక క్రీడా చర్చా కార్యక్రమంలో షోయబ్ మాలిక్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా అక్తర్ మాట్లాడుతూ,భారత యువ ఆటగాడు అభిషేక్‌శర్మకు లభిస్తున్న స్వేచ్ఛ,మద్దతుపాక్ ఆటగాళ్లకు అందడంలేదు.అందుకే వాళ్లు ఒత్తిడిలో తడబడుతున్నారు" అని వ్యాఖ్యానించారు.ఆటగాళ్లకు విశ్వాసం,స్వేచ్ఛకల్పించక పోతే ప్రతిభ పెల్లుబకదని ఆయన సూచించారు. జట్టును బాగుచేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపాడు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) తనకు అవకాశం ఇస్తే జట్టును బాగుచేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపాడు.అయితే,తాను సరైన నిర్ణయాలు తీసుకుంటాననే కారణంతో పీసీబీ తనను ఎప్పటికీ సంప్రదించదని ఆయన పరోక్షంగా బోర్డుపై విమర్శలు గుప్పించాడు.నాకు అధికారం ఇవ్వమని అడగడం లేదు.నేను టీమ్‌వర్క్‌ను,తర్కాన్ని నమ్ముతాను.అందరం కలిసి పనిచేయాలి.నేను 20 మంది సభ్యులతో కూడిన సెలక్షన్ కమిటీని ఏర్పాటు చేసి, వారి సలహాలు తీసుకుంటాను"అని అక్తర్ వివరించాడు.ఆటగాళ్లకు భరోసా ఇవ్వడమే తన ప్రథమ కర్తవ్యమని అక్తర్ స్పష్టం చేశాడు.ఈ సందర్భంగా యువ ఆటగాడు సైమ్ అయూబ్ భారత ఆటగాడు అభిషేక్ శర్మను ఉదాహరణగా చూపుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసం నింపుతానాకు మూడేళ్ల పాటుబాధ్యతలుఅప్పగిస్తే,ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసం నింపుతా.సైమ్.నువ్వు వెళ్లి స్వేచ్ఛగా ఆడుకో.అభిషేక్ శర్మకు ఆడేందుకు లైసెన్స్ ఉంది,నువ్వు కూడా అలాగే ఆడు.ఔటైనా నిన్ను జట్టు నుంచి తీసేయరు. ఈ ఏడాది మొత్తం నీదే అని ధైర్యం చెబుతా.మెరుగైన ప్రదర్శన ఎలా రాదో చూస్తా" అని అక్తర్ అన్నాడు.

## వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్..జట్టును ప్రకటించనున్న బీసీసీఐ



**న్యూఢిల్లీ,సెప్టెంబర్23:**ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్‌లో భాగంగా భారత జట్టు త్వరలో స్వదేశంలో ఆరంభం కానున్న సిరీస్‌కి సిద్ధమవుతోంది.ఈ సిరీస్‌లో వెస్టిండీస్‌తో రెండు టెస్టులు జరుగనున్నాయి. భారత క్రికెట్ నియంత్రణ మండలి త్వరలోనే ఆ జట్టును ప్రకటించనుంది.అయితే,ఈసారి జట్టులో కొన్నికీలక మార్పులు చోటుచేసుకోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నట్టు సమాచారం.ముఖ్యంగా,ఇంగ్లండ్ పర్యటనలో నిరాశపరిచిన సీనియర్ బ్యాటర్ కరుణ్ నాయర్ ను తప్పించి, దేశవాళీ క్రికెట్‌లో పరుగుల వరద పారిస్తున్న యువ ఆటగాడు దేవదత్ పడిక్కల్‌కు అవకాశం ఇవ్వాలని సెలక్టర్లు భావిస్తున్నట్టు సమాచారం.దాదాపు ఎనిమిదేళ్ల విరామం తర్వాత జట్టులోకి వచ్చిన కరుణ్ నాయర్ ఇంగ్లండ్‌లో దొరికిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయాడు.కరుణ్ మళ్లీ జాతీయ జట్టులోకి రావడం కష్టమేనని ఆ సిరీస్‌లో నాలుగు టెస్టులు ఆడి కేవలం 25.63 సగటుతో 205 పరుగులు మాత్రమే చేశాడు.బ్యాటర్లు పండుగ చేసుకున్న ఆ సిరీస్‌లో కనీసం ఒక్క సెంచరీ కూడా చేయకపోవడం,ఔటైన తీరు సెలక్టర్లను తీవ్రంగా నిరాశపరిచింది.దీంతో 33 ఏళ్ల కరుణ్ మళ్లీ జాతీయ జట్టులోకి రావడం కష్టమేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.మరోవైపు, కర్ణాటకకు చెందిన ఎడమచేతి వాటం బ్యాటర్ దేవదత్ పడిక్కల్ అద్భుతమైన ఫామ్‌తో సెలక్టర్ల దృష్టిని ఆకర్షించాడు.జట్టులో కొత్త మార్పులుఇటీవలే ఆస్ట్రేలియాఏ జట్టుపై లక్నోలో జరిగిన మ్యాచ్‌లో 150 పరుగులతో చెలరేగాడు.దులీప్ ట్రోఫీ నుంచి ఇప్పటివరకు 111.5 సగటుతో 223 పరుగులు సాధించాడు.ఈ నిలకడైన ప్రదర్శనతో భారత మిడిల్ ఆర్డర్‌లో చోటు దక్కించుకోవడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది.ఈ ఒక్క మార్పు మినహా ఇంగ్లండ్‌తో ఆడిన జట్టునే దాదాపుగా కొనసాగించే అవకాశం ఉంది.శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా,కేఎల్ రాహుల్,యశస్వి జైస్వాల్,సాయిసుదర్శన్ బ్యాటింగ్ బాధ్యతలు మోయనున్నారు.రిషభ్ పంత్ ఇంకా గాయం నుంచి కోలుకోకపోవడంతో ధ్రువ్ జురెల్ తొలి వికెట్ కీపర్‌గా,నారాయణ్ జగదీశన్ బ్యాకప్‌గా ఉండనున్నారు.అక్షర్ పటేల్‌కు తుది జట్టులో చోటు ఖాయం?భారత పిచ్‌లపై స్పిన్నర్ల ప్రభావం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా,వాషింగ్టన్ సుందర్‌లతో పాటు అక్షర్ పటేల్‌కు తుది జట్టులో చోటు ఖాయంగా కనిపిస్తోంది.పేస్ బౌలింగ్ విభాగంలో బుమ్రా, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ ఉండనున్నారు.ఈ రెండు టెస్టుల సిరీస్ అహ్మదాబాద్ (అక్టోబర్ 2 6),న్యూఢిల్లీ (అక్టోబర్ 1014) వేదికగా జరగనుంది.ఈ సిరీస్‌ను గెలిచి డబ్ల్యూటీసీ సైకిల్‌లో స్వదేశంలో శుభారంభం పట్టుదలగా ఉంది.

## ప్రభుత్వ నిధులతో బహుమతులు ఇవ్వొద్దు: కేంద్రం ఆదేశాలు



**న్యూఢిల్లీ,సెప్టెంబర్23:** కంద్ర ప్రభుత్వం ఈ దీపావళి సందర్భంగా ప్రభుత్వ నిధుల దుర్వినియోగంను అరికట్టడానికి ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థలు ఏ విధమైన బహుమతులు లేదా మర్యాదపూర్వక కానుకలు కొనుగోలు చేయడానికి ప్రభుత్వ నిధులను ఉపయోగించరాదని స్పష్టంగా ఆదేశాలు జారీ చేయడం గమనార్హం.ఈ నిర్ణయం కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని వ్యయాల విభాగం ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలు,కార్యాలయాలకు ఒక సందేశాన్ని పంపింది.అందులో,ప్రభుత్వ నిధులతో స్వీట్లు, డ్రై ఫ్రూట్స్ లేదా ఇతర బహుమతులు కొనుగోలు చేయడాన్ని ఖచ్చితంగా నిషేధించారు.ప్రభుత్వ నిధులతో స్వీట్లు,డ్రై ఫ్రూట్స్‌లేదా ఇతర బహుమతులను కొనుగోలు చేయడాన్ని స్పష్టంగా నిషేధించింది.అయితే ప్రభుత్వ ఖర్చులను తగ్గించడం, ప్రజాధనం సరైన మార్గంలో ఉపయోగపడేలా చూడటం వంటి లక్ష్యాలతో ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు.ఆర్థిక క్రమశిక్షణ కోసం తీసుకున్న చర్య ఈ చర్య ప్రభుత్వ యంత్రాంగంలో ఆర్థిక క్రమశిక్షణను ప్రోత్సహించడానికి ఒక ముఖ్యమైన అడుగుగా భావించవచ్చని నిపుణులు భావిస్తున్నారు. ఇది కేవలం ఒక తాత్కాలిక నిర్ణయం కాదని.. ప్రభుత్వం చాలా కాలంగా అనుసరిస్తున్న వ్యూహంలో భాగంగా నిలుస్తోంది.దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇలాంటి పొదుపుచర్యలుచేపడుతోంది.పండుగలు,ఇతర ప్రత్యేక సందర్భాలలో జరిగే అనవసర ఖర్చులను తగ్గించడం ద్వారా ఆ నిధులను అత్యవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలకు మళ్లించాలనేది ప్రభుత్వ ఆలోచన.ఈ విధానం ప్రభుత్వ ఉద్యోగుల్లో కూడా బాధ్యతాయుతమైన వైఖరిని ప్రోత్సహించడమే కాకుండా పన్ను చెల్లింపుదారుల డబ్బును వివేకంతో ఉపయోగిస్తున్నామనే సందేశాన్ని కూడా ప్రజలకు పంపుతుంది.ప్రభుత్వ ఆదేశం ప్రకారం.దీపావళికి మాత్రమే పరిమితం కాకుండా ఏ ప్రభుత్వ కార్యాలయంలోనూ ప్రజాధనాన్ని ఉపయోగించి గిఫ్టులు ఇవ్వకూడదు.ఈ నిర్ణయం ద్వారా ప్రజాధనం కేవలం ప్రజల ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగపడాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.ఈ సందేశం కేవలం దీపావళికి మాత్రమే పరిమితం కాకుండా అన్ని పండుగలు,ప్రత్యేక సందర్భాల్లోనూ వర్తింపజేయాలని నిపుణులు చెబుతున్నారు.మొత్తానికి కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం ఒకవైపు ఆర్థిక క్రమశిక్షణను పెంచితే.మరోవైపు ప్రజాధనం పట్ల తన బాధ్యతను కూడా చాటిచెబుతోంది.

## ఓజీ సినిమా పై అంబటి రాంబాబు ఏమన్నారంటే?



**టాలీవుడ్,సెప్టెంబర్23:**పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుందనే వార్తలతో ఇప్పటికే పెద్ద ఎగ్జైట్మెంట్ నెలకొంది. సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈచిత్రం,డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై డీవీవీ దానయ్య ప్రతిష్ఠాత్మకంగా నిర్మించారు.ట్రైలర్ రిలీజ్ తరువాతే ఓజీ కి ఉన్న హైప్ గరిష్టానికి చేరింది. నెటిజన్లు సోషల్ మీడియా ద్వారా తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఓజీ సినిమా ప్రీమియర్ షోల కోసం ప్రత్యేక అనుమతులు ఇవ్వడం విశేషం.ఈ అనుమతులు,సినిమా హిట్టు సాధనలోప్రభుత్వం కూడా భాగస్వామ్యం అవుతుందన్న ఇంప్రెషన్ కలిగించాయి.బుధవారం రాత్రే ప్రధాన నగరాల్లో ప్రీమియర్ షోలు పడనున్నాయి.సినిమా రిలీజ్ తరువాత ప్రేక్షకులు ఎలా స్పందిస్తారనే ఉత్కంఠ కూడా నెలకొంది.అంబటి రాంబాబు వ్యాఖ్యలు హాట్‌టాపిక్ తాజాగా ఈ సినిమాపై మాజీ మంత్రి,వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ చిత్రం నాకున్న పరిజ్ఞానం మేరకు ఖచ్చితంగా హిట్‌అవుతుందని అనుకుంటున్నాను.దానికి ప్రధానమైన కారణాలు ఏంటంటే పవన్ కళ్యాణ్ ఇంతకుముందు నటించిన రెండు చిత్రాలుబ్రో,హరిహర వీరమల్లు అనుకున్నంత విజయం సాధించ లేకపోయాయి. అందువల్లే ఓజీ సినిమా కచ్చితంగా విజయం సాధించాలని పవన్‌కళ్యాణ్ కసితో పనిచేసి ఉంటారనేది నా అభిప్రాయం.దాంతో పాటు డైరెక్టర్ గత రెండు సినిమాలు కూడా పెద్దగా ఆడలేదు.కాబట్టి ఈ చిత్రాన్ని హిట్ చేయాలని ఆయన గట్టి పట్టుదల కలిగి ఉంటాడు.మూడోది చిత్రనిర్మాత దానయ్య.ఈచిత్రం హిట్టు కొట్టాలని ఆయన ఖర్చుకి వెనకాడలేదు.ఇన్ని పట్టుదలల మధ్య జరిగిన నిర్మించిన ఈ చిత్రం కొంత మెరుగైన ఫలితాలు ఇస్తాయని నమ్ముతున్నా.

## టీమిండియా ఆటగాళ్లకు క్లాస్ పీకిన గంభీర్ ఎందుకంటే ?



**న్యూఢిల్లీ,సెప్టెంబర్23:**దుబాయ్‌లో జరిగిన ఆసియా కప్ టోర్నమెంట్‌లో టీమ్ ఇండియా మరోసారి ఘన విజయం సాధించింది. తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను 7 వికెట్ల తేడాతో ఓడించిన భారత్,రెండో మ్యాచ్‌లో కూడా తన ఆధిపత్యాన్ని కొనసాగించింది.ఈసారి 6 వికెట్ల తేడాతో గెలిచి సత్తా చాటింది.సెప్టెంబర్ 21న జరిగిన మ్యాచ్‌లో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు.ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ జట్టు 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 171 పరుగులు చేసింది. సాహిబ్జాదా ఫర్హాన్, సైమ్ అయూబ్‌లతో పాటు మధ్యవరుసలో సల్మాన్ అలీ అఘా మంచి ఆటతీరు కనబరిచారు.టీమిండియా ఇన్నింగ్స్ – అభిషేక్ మెరుపులు 172 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత ఓపెనర్లు అద్భుతంగా ఆరంభించారు.అభిషేక్ శర్మ,శుభ్‌మన్ గిల్ తొలి వికెట్‌కు 105 పరుగుల భాగస్వామ్యాన్ని నిర్మించారు.గిల్ 47 పరుగులు చేసి అవుట్ అయినా,అభిషేక్ శర్మ తన దూకుడు కొనసాగించాడు.మాత్రం 39 బంతుల్లోనే 5 సిక్సర్లు,6 ఫోర్లు బాదిన అభిషేక్, 74 పరుగులతో పాకిస్థాన్ బౌలర్లను నిలువరించలేనివారిగా మార్చాడు.అతని ఇన్నింగ్స్ భారత్ విజయానికి పునాది వేసింది. చివరికి భారత జట్టు 18.5 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించి, 174 పరుగులు సాధించి 6 వికెట్ల తేడాతో గెలిచింది.కరచాలన వివాదం మళ్లీ హాట్ టాపిక్ ఇండియా–పాకిస్థాన్ మ్యాచ్‌లో ఆటతో పాటు మరో అంశం చర్చనీయాంశమైంది. సెప్టెంబర్ 14నజరిగిన తొలి మ్యాచ్ తర్వాత టీమిండియా ఆటగాళ్లు పాకిస్థాన్ ఆటగాళ్లతో కరచాలనం చేయకుండా నేరుగా డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లారు. ఈ చర్యపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆగ్రహం వ్యక్తం చేసి, టోర్నమెంట్ నుంచి వైదొలుగుతామని హెచ్చరించింది.రెండో మ్యాచ్‌లో కూడా భారత ఆటగాళ్లు అదే వైఖరిని కొనసాగించారు. మ్యాచ్ ముగిసిన వెంటనే వారు నేరుగా డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లారు.అయితే కోచ్ గౌతమ్ గంభీర్ వారిని తిరిగి పిలిచి అంపైర్లతో కరచాలనం చేయాలని ఆదేశించారు.గంభీర్ ఆదేశాల మేరకు ఆటగాళ్లు తిరిగి వచ్చి అంపైర్లతో కరచాలనం చేశారు.ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.అభిమానులు దీనిపై మిశ్రమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.కొందరు ఆటగాళ్ల వైఖరిని సమర్థిస్తే, మరికొందరు క్రీడాస్ఫూర్తిని పాటించాలని సూచిస్తున్నారు.ప్లేయింగ్ ఎలెవన్ వివరాలు భారత జట్టు:అభిషేక్ శర్మ,శుభ్‌మన్ గిల్, సంజు శాంసన్ (వికెట్ కీపర్), సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్),తిలక్ వర్మ,శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా,వరుణ్ చక్రవర్తి.పాకిస్థాన్ జట్టు: సాహిబ్జాదా ఫర్హాన్,సైమ్ అయూబ్,ఫఖర్‌జమాన్,మహ్మద్ హారిస్ (వికెట్ కీపర్), సల్మాన్ అలీ అఘా (కెప్టెన్),మహ్మద్ నవాజ్,హుస్సేన్ తలత్,షాహీన్ షా అఫ్రిది, ఫహీమ్ అష్రఫ్,హారీ అహ్మద్.ఆసియా కప్‌లో భారత్ వరుస విజయాలతో ముందుకు దూసుకెళ్తోంది.అభిషేక్ శర్మ అద్భుతమైన ఇన్నింగ్స్ జట్టుకు బలమైన ఊపునిచ్చింది. మరోవైపు, కరచాలన వివాదం క్రికెట్ అభిమానుల్లో చర్చనీయాంశమవుతోంది.ఆటలో గెలుపు సాధించినా,ఈ వివాదం మాత్రం టోర్నమెంట్ అంతా హాట్ టాపిక్‌గా మారేలా కనిపిస్తోంది.

## హెచ్1బీ వీసా ఫీజు పెంపుపై తనదైన శైలిలో విమర్శించిన శశిథరూర్



**న్యూఢిల్లీ,సెప్టెంబర్23:** శశి థరూర్ విమర్శలు: హెచ్1బీ బీ1 వీసా ఫీజు పెంపుపై ట్రంప్, నవారో లక్ష్యం హెచ్1బీ వీసాల ఫీజు పెంపు నిర్ణయంపై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ తీవ్రంగా స్పందించారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ నిర్ణయం రాజకీయ ప్రయోజనాల కోసం తీసుకున్నారని ఆయన వ్యాఖ్యానించారు. థరూర్ మాట్లాడుతూ,సుంకాలు,వీసా ఫీజుల పెంపు వంటి చర్యలతో అమెరికాలోని సమస్యలు పరిష్కారమవుతాయని ట్రంప్ తప్పుడు భ్రమలో ఉన్నారు. కానీ ఈ విధానాల వల్ల ఉద్యోగాలు మరింతగా అవుట్‌సోర్సింగ్‌కి వెళ్లిపోతాయి" అని విమర్శించారు.అధిక ఫీజులు విధించడం ద్వారా అమెరికా కంపెనీలు ఎక్కువనైపుణ్యంకలిగిన,అధిక వేతనాలు తీసుకునే వ్యక్తులను మాత్రమే ప్రాధాన్యతనిస్తాయని ట్రంప్ భావిస్తున్నారని థరూర్ అన్నారు.అయితే ఈ లాజిక్ పూర్తిగా తప్పు అని ఆయన స్పష్టం చేశారు.ఫీజులు లక్ష డాలర్లకు పెంచితే అవసరమైన ప్రతిభావంతులు మాత్రమే వస్తారని వారు అనుకుంటున్నారు.కానీ వాస్తవానికి ఇది అమెరికా ఆర్థిక వ్యవస్థకే నష్టం కలిగిస్తుంది" అని థరూర్ పేర్కొన్నారు.భారత్‌పై సుంకాలు విధించడం వల్ల అమెరికాభారత్ సంబంధాలు దెబ్బతిన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ట్రంప్ సలహాదారు నవారో చేసిన వ్యాఖ్యలు పరిస్థితిని మరింత ఉద్రిక్తం చేశాయని కూడా థరూర్ అన్నారు.అయితే రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్న నేపథ్యంలో,ఈ రకమైన చర్యలు ఇరువురికీ నష్టదాయకమని ఆయన హెచ్చరించారు.

## కరుణానిధి విగ్రహ ఏర్పాటును తిరస్కరించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్23:** తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే వ్యవస్థాపకుడు ఎం.కరుణానిధి విగ్రహ ఏర్పాటు అంశంలో సుప్రీంకోర్టు స్పష్టమైన, కఠినమైన వ్యాఖ్యలు చేసింది.ప్రభుత్వ నిధులను ఉపయోగించి రాజకీయ నాయకుల కీర్తిని ప్రజల ముందుకు చాటే ప్రయత్నాలు అనుచితమని, పౌరుల డబ్బును ఈ విధంగా ఉపయోగించడం సముచితం కాదని సుప్రీంకోర్టు అభిప్రాయపడ్డది.ఈ క్రమంలోనే ప్రజల సొమ్ముతో కరుణానిధి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకున్న ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సుప్రీంకోర్టు తీవ్రంగా ఆగ్రహించింది.ఈ సందర్భంగా విగ్రహాల ఏర్పాటుపై మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సమర్థించిన సుప్రీంకోర్టు.ఈ వ్యవహారంలో మద్రాస్ హైకోర్టును ఆశ్రయించాలని ఈ వ్యవహారంలో విగ్రహం ఏర్పాటు చేయాలని తమిళనాడు ప్రభుత్వం పెట్టుకున్న పిటిషన్‌ను వెనక్కి తీసుకోవాలని సూచించింది. ఈ వ్యవహారంలో మద్రాస్ హైకోర్టును ఆశ్రయించాలని స్టాలిన్ సర్కార్‌కు తెలిపింది.తిరునల్వేలి జిల్లాలోని ప్రధాన రహదారిపై వల్లియూర్ డైలీ వెజిటేబుల్ మార్కెట్ మెయిన్ గేట్ వద్ద కరుణానిధి కాంస్య విగ్రహంతోపాటు.నేమ్ బోర్డు ఏర్పాటు చేయాలని తమిళనాడు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.